THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Saturday, April 10th, 2010

# టెన్నిస్-ఛాంపియన్స్ వీరే

బెంగళూరు, ఏప్రిల్ 9 (న్యూస్‌టుడే): జైన్ విద్యా సంస్థ నిర్వహించిన అఖిల భారత ఏఐటీఏ టెన్నిస్ సీరిస్ బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శివానుజా (డబుల్స్‌లో) శ్రీవాణిరావు, అపరూపరెడ్డి అండర్-12 గ్రూపు సింగిల్స్‌లో ఛాంపియన్స్‌గా ఆవిర్భవించారు. శుక్రవారం జరిగిన ఈ టోర్నమెంట్ అండర్-14లో ఆతిథ్య కర్ణాటకకు చెందిన మాస్టర్ కిశన్, నూపుర్‌ఉమాశంకర్ ట్రోఫీను చేజిక్కించుకొన్నారు. అండర్-12లో జరిగిన ఫైనల్ పోటీలో ఆంధ్రా అమ్మాయి శ్రీవాణిరావు 6-1, 6-3 స్కోర్‌తో స్థానిక క్రీడాకారిణి ప్రేరణకుమార్ పై సునాయసంగా ఘనవిజయం సాధించింది. బాలుర విభాగంలో మాస్టర్ అపరూపరెడ్డి (ఆంధ్రా) 6-4, 6-3 స్కోర్‌తో మాస్టర్ హేమంత్ పై గెలుపొందారు.




గణేష్‌శర్మతో ప్రశస్తి అందుకొన్న ఛాంపియన్స్

అండర్-14లో జరిగిన ఆఖిరి పోరులో మాస్టర్ కిశన్ 6-2, 6-0తో మిత్రుడైన మాస్టర్ ఆండ్రిస్ పై విజయం సాధించారు. బాలికల ఫైనల్‌లో నూపర్ ఉమాశంకర్ 6-2, 6-2 స్కోర్‌తో శ్వేతాశ్యామ్యుయల్ (కర్ణాటక) పై గెలుపొందారు. డబుల్స్‌లో అండర్-14 ఫైనల్స్‌లో శివానిమంజణ్ణ (కర్ణాటక)-పి.శివానుజా (ఆంధ్రా) జంట 6-3, 3-6, 7-5 స్కోర్‌తో గోపికా (కర్ణాటక)-తన్మయి పట్నాయక్ (ఒరిస్సా) పై గెలుపొంది ప్రశస్తిను చేజిక్కించుకొన్నారు. బాలుర గ్రూపు ఫైనల్ పోరులో చిరాంతన్-మాస్టర్ కెవిన్ జార్జ్ జంట 6-2, 5-7, 6-3 స్కోర్‌తో మాస్టర్ నిశ్చల్, మాస్టర్ సాయి జోడిపై విజయం సాధించారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆథిత్య జేఐఆర్ఎస్ సీఇఓ గణేష్‌శర్మ విజేతలకు, రన్నర్స్‌అప్‌కు ప్రశస్తులను ప్రధానం చేసారు.